# పాండిత్యానికి తగిన బిరుదు

— నామం

"...........................................
అడగు వినయంబు, సింహ శౌర్యంబు
చెదరు."

అమ్మయ్య! ఎలాగైతేనేం? పద్యం పూర్తయింది. దీని దుంపతెగ. నెలరోజులు పట్టింది. అమరకోశం చూసి రాయకపోతే అసలు కుదిరేదే కాదు.

"ఇంక బహుమతి రావడం ఖాయం"

"బహుమతే కాదు. బిరుదు కూడా రావచ్చు."

తను రాసిన పద్యానికి తానే మురిసిపోతూ, గాలిమేడలు కడుతున్నాడు పుష్పరాజ్ కవి.

మంచి కవిగా పేరు సంపాదించాలనే కోరిక పుష్పరాజ్ కవికి ఎప్పటి నుండో వుంది. కాని ఏమిలాభం; ఇంతవరకు ఒక్క పాటగాని, పద్యంగాని ప్రచురించలేక పోయాడు.

తల్లిదండ్రులు పెట్టిన పేరు "రాజయ్య" బాగా లేదని, దానిని "రాజ్ గా" మార్చాడు తిరిగి దానిని "పుష్పరాజ్" చేశాడు చివరకు "పుష్పరాజ్ కవి"గా పేరు మార్చుకుని సంతృప్తి చెందాడు.

పేరు భేషుగ్గావుంది. మరి కవిత్వమో?— అమరకోశం తిరగేశాడు. కిందా మీదా పడి పద్యమొకటి తయారు చేశాడు.

"ఈ పద్యానికి బహుమతి తప్పదు."

"బహుమతి పొందిన పిమ్మట, అనేక మంది సన్మానం చేస్తారు."

"సన్మాన సభలో మంచి బిరుదు కూడా ఇస్తారు."

బిరుదు లభించినట్లే భావించి, ఊహాలోకంలో తేలిపోతున్నాడు పుష్పరాజ్ కవి.

కాని, కవిగారికొక సందేహం కలిగింది.

పద్యాన్ని పోటీకి పోస్టులో పంపడం మంచిపని అవునా? కాదా?

పోస్టులో పంపితే, ఎక్కడైనా మిస్ అయితే?— దారిలో ఎవరైనా కొట్టేసి, ఈ పద్యం తామే వ్రాశామని చెప్పుకుంటే?

ఇంకేముంది? కొంప మునిగి పోదూ:— బిరుదు రాక పోగా, పడిన కష్టమంతా వృధా అయిపోదూ? ఇంక, ఆలోచించలేక పోయాడు పుష్పరాజ్ కవి. అందుచేత, తానే స్వయంగా వెళ్ళి తన రచనను సంపాదకున కిచ్చి రావడం మంచిదని నిర్ణయించుకున్నాడు

పది రూపాయల ఖర్చుతో విజయవాడ చేరుకున్నాడు. చక్కగా పత్రికాఫీసుకు పోయి ఎడిటర్ను కలుసుకుని కవితనందించాడు. చదివిన పద్యాన్నే రెండు మూడు సార్లు చదివిన సంపాదకుడు చిరునవ్వు నవ్వుతూ కవిగారి వంక జూచి —

"ఈ పద్యం మీరు వ్రాసిందేనా?" ప్రశ్నించాడు —

"యస్ సర్. నేను వ్రాసిందే"

దీని ఎందుకు వ్రాసినట్లు.

"అదేమిటండీ అలా అడుగుతున్నారు? మీ పత్రిక నిర్వహిస్తున్న పోటీకో పాల్గొనేందుకే వ్రాశాను"

"పోటీలో పాల్గొనేందుకా. ఇంత గొప్పగా వ్రాశారు?" వ్యంగ్యంగా ప్రశ్నించాడు సంపాదకుడు. —

"యస్. సర్. పద్యమైనా కొట్టేయాలని, ఆ పైన బిరుదు కూడా సంపాదించాలని, మాసం రోజులు కష్టపడి వ్రాశాను".

"సరే. దీని నెవరికైనా చూపించారా?" తిరిగి, సంపాదకుని ప్రశ్న

"ఎలా చూపిస్తానండీ? ఈ రోజుల్లో ప్రతివారూ కాపీ కొడుతున్నారు:" కవిగారి జవాబు.

"సరేగాని, ఈ పద్యాన్నొకసారి చదివి, దీని అర్థమేమిటో వివరిస్తారా?"

సంపాదకుడలా అడగగానే కవిగారికెంతో ఆనందం కలిగింది. సంపాదకునకేమీ తెలియదనుకున్నాడు తాను స్వయంగా రావడమే మంచిదైందనుకున్నాడు పుష్పరాజ్ కవి —

కుర్చీలో సర్దుకు కూర్చొని, గొంతు సవరించి, పద్యం చదవడం ప్రారంభించాడు.

"పండు వెన్నెల నిండు చందురుడుగాయ"

"అసలా? ఆ నాలుగు పదాలకు అని చెప్ప డానికి "నిండు చంద్రుడు" అని చెప్పాను ఇది సరికొత్త ప్రయోగమండి. ఇక, పండు వెన్నెల అంటే ఏమిటో? తమరు తెలుసుననుకుంటాను" గర్వాతిరేకంగా సంపాదకుని వంక జూచాడు పుష్పరాజ్ కవి.—

ఎడిటర్కు నవ్వొచ్చింది. నవ్వుతూనే చెప్పాడు—

"ఏదో కొంచెం తెలుసులెండి. తరువాత

(మిగతా 37 వ పేజీలో)

## కనబడుటలేదు



నా ప్రియమైన లలితా!

నీవు ఆనాడు విజయవాడ "అశోక్ స్టోర్సు" షోకేసులో వేసిన చీరె సెలెక్టు చేసినావు కానీ ఆ చీరెనేను కొనక పోవటంవల్ల ఆగ్రహించెంది నన్ను విడిచి వెళ్ళి పోయావు.

కానీ నీవులేని నాజీవితం వ్యర్థంఅని గ్రహించి తరువాత ఆ చీరె తీసుకొని వచ్చాను. యికనీవు సంతోషముగా నావద్దకు రావచ్చును.

డియర్ ఇక ఏమాత్రం ఆలస్యం చేసినా నేను భరించలేను. నీవు వెంటనే రావలెను.

నీ ప్రియమైన భర్త
(కుటుంబరావు)

అర్థం చేసుకోవటంలోనే నిమగ్నమై వుంది. జయను పరిశీలనగా చూస్తూ వెళ్ళి కారులో కూర్చుంది.

"పోనీయ్!" అని గోపాలరావు డ్రయివరుకు ఆర్డరు జారీ చేశాడు.

క్షణంలో కారు వెళ్ళిపోయింది.

కొయ్యబారిన స్థితిలో జయ నిలబడి పోయింది.

"ఇంటికి వెళ్ళండమ్మగారూ, ఇక్కడ నిలబడితే నామీద కోపం చేస్తారు," బ్రతిమాలుతూ అన్నాడు పోర్టికోలో నిలుచున్న ప్యూను దగ్గరకు వచ్చి.

ఉత్సాహంగా స్నేహితురాలింటికి విందుకు బయలుదేరిన శాంతకు ఈ సంఘటనతో మనసంతా వికలమైంది.

గోపాలరావు మరీ ఫీలవసాగాడు. ఎంత వుత్సాహంగా ఫ్రీగా వుందామని ప్రయత్నించినా అదేదో కృత్రిమంగానే తోచింది.

శాంత ఆ సంఘటనను గురించి వివరంగా అడుగుతుందేమోనని భయపడ్డాడు గోపాలరావు.

కాని శాంత ఆ విషయమే ప్రస్తావించ లేదు ఏమీ పట్టించుకోని దానిలా మౌనంగా వుండి పోయింది.

## 39

గోపాలరావు ఇంటి దగ్గర నుంచి వచ్చిన తరువాత జయకు కమలాకరం దగ్గర వుండటం ఇక అనవసరం అనిపించింది.

ఇన్నాళ్లూ గోపాలరావు మీద ఆశ చావలేదు. హృదయంలో ఒక సన్నని ఆశాజ్యోతి వెలుగుతూ వుండేది. దానినే పదిలంగా కాపాడుతూ పెంచుకుంటూ వచ్చింది జయ. దానిని చూసుకొనే ఎన్ని కష్టాలొచ్చినా భరించింది. కాని నేడు అది పెనుతుపానులో చిక్కుబడిన దీపంలా పూర్తిగా ఆరిపోయింది. ఇక ఆ ఆశాజ్యోతిని వెలిగించే ఆస్కారం కూడ లేకుండా చేశాడు గోపాలరావు. దానితో జయ హృదయాన్ని చీకట్లు ఆవరించాయి.

ఇక తను ఇక్కడ వుండి ఏం లాభం? తన మూలంగా అనవసరంగా కమలాకరానికి మాత్రం శ్రమ కలిగించటం ఎందుకు?

తను హైదరాబాదు వచ్చిన పని అయిపోయింది.

ఇక కమలాకరానికి చెప్పి వెళ్ళటమే మంచిది.

జయ నిశ్చయాన్ని విన్న కమలాకరం ఆశ్చర్యపోయాడు.

ఇక్కడ నీకు ఇప్పుడు ఏం ఇబ్బందిగా వున్నది జయా?" సూటిగా జయ కళ్ళలోకి చూస్తూ ప్రశ్నించాడు.

'ఇబ్బంది అని కాదు కమలాకరం! ఇక్కడ నేను వుండి ఎవరికి ప్రయోజనం? అని

మరి ఎక్కడికి వెళ్ళగలిగావు?'

'ఎక్కడికైనా వెళ్లతాను, తెగిన గాలి పటానికి లక్ష్యమేముంటుంది గనుక.

"ఎలా బ్రతుకుతావు జయా?"

"నా నుదుటిమీద రాత ఎలావుంటే అలా బ్రతుకుతాను కమలాకరం!"

"నీవు ప్రస్తుతం నీ మనసుకు కలిగిన గాయాన్ని భరించే స్థితిలో లేవు జయా! కనీసం ఆ గాయం మానేదాకనైన యిక్కడ వుండటం మంచిది."

"నా మనసులోని గాయం ఎలా మానుతుంది కమలాకరం? అది ఎప్పటి కప్పుడు తాజాగానే వుంటుంది. రేపు బాబుకు మాటలు వస్తే వాడు అడిగే మొదటి ప్రశ్న ఏమిటో తెలుసా? "అమ్మా! నాన్న ఏడీ?" అంటే నేను ఏం సమాధానం చెప్పేది? ఎవరిని చూపించేది కమలాకరం? ఆ సంగతి వూహించుకుంటేనే నా మనసు ఎలానో అయిపోతున్నది."

"పిచ్చి జయా. ఇక్కడనుంచి నీవు వెళ్ళిపోతే మాత్రం బాబు ఆ ప్రశ్న అడగడా? ఊరికే ఏవేవో వూహించుకొని మనసు ఎందుకు పాడుచేసుకుంటావు?....

జయ మాట్లాడలేదు.

మౌనంగా అయిదు నిమిషాలు గడిచాయి.

కమలాకరం లేచి నిలుచున్నాడు

"జయా! నాకు ఒక మాట ఇస్తావా?" అన్నాడు గంభీరంగా.

"ఏమని? తలెత్తి చూసింది జయ.

"నాకు చెప్పకుండా, నా అనుమతి లేకుండా నీవు ఇక్కడి నుంచి ఎక్కడికీ వెళ్ళనని."

చిన్నగా నవ్వింది జయ.

"మాట తప్పవు కదూ!"

"లేదు మాట తప్పను కమలాకరం! నీకు చెప్పకుండా నీ అనుమతి లేకుండా ఎన్నటికీ వెళ్లను! సరేనా, ఇంకోమాట కూడ ఇస్తున్నాను. ఎటువంటి అఘాయిత్యానికి కూడ పాల్పడను! చాలా!"

అంత దుఃఖంలోనూ జయకు నవ్వు వచ్చింది గుండెమీద బరువుతీరినట్టు దీర్ఘ నిశ్వాసం విడిచాడు కమలాకరం.

[సశేషం]

# పాండిత్యానికి తగిన బిరుదు

(13వ పేజీ తరువాయి)

చరణం చదవండి." —

ఉబ్బిపోతూ, రెండవ చరణం—ప్రారంభించాడు కవి.

"ఇత్యపులుగూయ,కోనంగుదేయశరము"

"ఇత్యపులు కూయడ మేమిటండీ" సంపాదకుని ప్రశ్న

"పికః కోకిల ఇత్యపి. అని అమరసింహుడు నుడువ లేదటండీ? కనుకనే "కోకిల" అనడానికి బదులు "ఇత్యపి" అని వాడాను"

"మీ పాండిత్యం అమోఘం. కనుకనే మన్మధుని స్థానాన్ని "కోనంగుడు" ఆక్రమించాడు. అవునా?" సంపాదకుని ప్రశ్న.—

"సరిగా సెలవిచ్చారు. "కందర్పో దర్పకోనంగః" అని అమరకోశంలో వుండిగదా?—

"వుంది లెండి. కాని, మీకు వ్యాకరణం తెలియదులా వుంది, తెలిసి వుంటే, అక్కడున్న "సంధి"ని గమనించి వుండేవారు. "దర్పకోనంగః" అనగా "దర్పకుడు-అనంగుడు" అని తెలుసుకోవాలి. అంతే గాని "కోనంగు" దేమిటండీ? ఇంకా నయం "కోణంగి" అని చెప్పలేదు" సంపాదకుని సూటి విమర్శ —

ఈ విమర్శకు కవిగారు కుంగిపోయాడు. అయినా, వెనకడుగువేయ లేదు.—

"అలా వ్రాస్తేనే గదండీ. కొత్త కొత్త పదాలు వాడుకలో కొచ్చేది" బుకాయించాడు.

"సరేలెండి, ఇలాంటివి మా కర్థం కావు గాని. ఇంక మీరు వెళ్ళండి" చల్లగా చెప్పాడు సంపాదకుడు.

"అదేమిటండీ, వెళ్ళిపొమ్మంటారు? పద్యమంతా వక్కసారి వినండి. ఇందులో ఎంత లాలిత్యం వుందో, మీకే తెలుస్తుంది" అంటూ, తిరిగి చదవడం ప్రారంభించాడు కవి. —

పండు వెన్నెల
విందు చంద్రుండు గా
ఇత్య పులు గూయ
కోనంగు డేయ శరము
ఎదవి పంచికా తీవెలు
ప్రిదులు నంత
అడగు వినయంబు
సింహ శౌర్యంబు చెదరు.

చదవడం పూర్తి చేసి, సంపాదకునివంక చూస్తూ కూర్చున్నాడు కవి. —

"ఎదవిపంచికా తీవెలు ప్రిదులునంత. ఆహా! ఎంత చక్కని సంకర సమాసం? ఇంక చాలుగాని కవిగారూ! బయటకు దయ చేయండి" సంపాదకుని ఆజ్ఞ.

"బుర్రలేని సంపాదకుడు" కవిగారి సణుగుడు.

"కవిసార్వమేయ బిరుదుకు అర్హుడు" సంపాదకుని గొణుగుడు. — ★